# శ్రీ దత్త చాలీసా

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019




**జై గురుదత్త**

**శ్రీ దత్త చాలీసా**

1)వల్లభాపుర వానదత్త ప్రభో - భక్తులకాచే  భగవంతా

2)జగద్గురుడవు నీవయ్యా - జగతికి మూలం నీవేనయా

3)అత్రిమహాముని సంకల్పం - అనసూయాదేవి తపోటులం

4)అవని పైన నీ ఆగమనం - దివ్యమైన నీ విచిత్ర రూపం

5)మునులు దేవతలందరును - నీ రూపమును దర్శించి

6)అమితమైన ఆనందమును - పొంది ముక్తులు అయ్యిరయా

7)ప్రణవ స్వరూపా ఓ దేవా - వేదములను ప్రబోధించి

8) జ్ఞానులకే సుజ్ఞానమును - ఒసగివారల బ్రోచితివి ఓ దివ్య ప్రభావా!

9) సాధకుడైన సాంకృతికి - అష్టాంగయోగం బోధించి

10) యోగులపాలిట దైవముపై - యోగిరాజుపై నిలచితివీ

11)బ్రహ్మదేవుని తలపునను - అక్షర పరబ్రహ్మ యోగమునూ

12) తెలిపీపునః సృష్టి కారణమైన - పరబ్రహ్మవు నీవేనయ్యా

13) మంగళరూపం దర్శించి - శృంగారముగ భావించి

(14) అంగనలతో నీవుంటివని - భంగపడెనయ్యా దేవేంద్రుడు

15) నీ నిజరూపం తెలియగను - నీ మహిమలనే స్మరియింప

16) నీ కృప వారిపై వర్షించి - నిజతత్త్వమును తెలిపితివి

17) జంభాసురుని తాకిడికి - తాళగలేకపోతినని

18) దేవేంద్రుడునిను ప్రార్థింప అసురుని ద్రుంచిన అనఘాప్రియా

19) స్మర్తృగామియని తెలుసుకొని - దలాదనుడు నిను స్మరియింప

20) ప్రత్యక్షంబై నిలచితివి వజ్రకవచమును బోధించితివి

21)కార్తవీర్యుని రక్షించి - సహస్రబాహుల బలమొసగి

22) అష్ట సిద్ధుల నిచ్చితివి - అమిత పరాక్రమ జేసితివి |

23) అశాంతినొందిన రేణుక పుత్రుడు శాంతికోసమై అలమటించగా

24) సంవర్తనావధూత రూపమున - శాంతి వొసని బ్రోచితివి.

25) శ్రద్ధాభక్తితో భార్గవరాముడు - నిన్ను చేరి సేవించంగా

26) త్రిపుర రహస్యం ప్రబోధించిన - త్రిశక్తి రూప్పుడు నీవనయా

27) మదాల సామాత సంకల్పం - అలర్కుడు నిన్ను చేరగనే.

28) యోగవిద్యను తెలిపితివి - యోగీశ్వరునిగ జేసితివి

29) బ్రహ్మరాక్షసుని సాయమున - విష్ణుదత్తుడు నిను చేరగనే

30) ముప్పతిప్పలు పెట్టితివి - మురిపెముతో దరి చేర్చితివి.

31) విష్ణుదత్తుడు కోరగనే పితృకార్యమున కొచ్చితివి

32) సుశీలమ్మ పిలువగనే అనలుడు, సూర్యుడు వచ్చిరయా,

33) కోరికలేమియు లేనట్టి - ఆ దంపతులను దీవించి

34) అద్భుతమైన మంత్రము నొసగి - జనహిత కారిని చేసితివి

35) కాశీలో నీ స్నానమట - కొలాపురిలో భిక్షమట

36) చంద్రభాగలో చేతిని కడిగి - తుంగభద్రలో నీటిని త్రాగి

37) సహ్యాద్రిపురమున వాసమట - మహోర్గడలో నిద్రయట

38) చిత్రమయ్యా నీ సంచారం - యోగీశ్వరేశ్వర చక్రవర్తీ"

39) కలియుగ మందున శ్రీపాదుడవై - గురు భక్తులను బ్రోచితివి

40) నరసింహ సరస్వతి స్వామిగనీవు - గురు భక్తిని ఇలచాటితివి"

41) మాణిక్య ప్రభువుగ లీలలు చూపి స్వామి సమర్థగ - భక్తుల గాచి

42) సాయినాధుడై - శిరిడిలో వెలసి ఆశ్రితులను కాపాడితివి-

43) నిరతము నిన్ను నస్మరియించే –

( మీపేరు చెప్పుకోండి ) పలికిన పలుకులివి పలికిన వారిని పరిరక్షించు - వల్లభాపురవాస గురుదత్తా

44 ) శ్రీ గురు చరితము చదవండి - సద్గురు శక్తిని తెలియండి భక్తితో మీరు కొలవండి - దత్త దేవ కృప పొందండి

45) మంగళమయ్యా గురుదేవా - సచ్చిదానందా సద్గురుదేవా | మంగళకరుడవు నీవయ్యా - భక్తుల బ్రోవుము గురుదత్తా

యే మనుష్యః మాం ఆశ్రతః!

తాన్ సర్వేస్యః కర్మ వినాశనః లభై!!